సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 359

బుధవారం 20-3-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'


ప్రపంచ స్థాయి షాపింగ్
అనుభూతి సరికొత్తగా ఇప్పుడు
మన BHEL సర్కిల్ లో
అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు
THE ONE STOP SHOP
1+1 OFFERS
COMBO OFFERS
ఇంకా మరెన్నో
CMR SHOPPING MALL
The joy of life
BHEL సర్కిల్
HP పెట్రోల్ బంక్ ప్రక్కన
FOLLOW US ON /cmrshoppingmallindia /cmrshoppingmall
శారీస్
1 ఫాన్సీ శారీ ₹333
1 బ్రోకేడ్ శారీ ₹444
2 తమన్నా శారీస్ ₹555
3 యాపిల్ శారీస్ ₹555
1 సిల్క్ బ్రోకేడ్ శారీ ₹599
2 గాయత్రి శారీస్ ₹650
2 ఖాదీ శారీస్ ₹666
3 లెమన్ టిఫాన్ శారీస్ ₹666
2 అనుష్క శారీస్ ₹700
3 ముస్కాన్ శారీస్ ₹777
2 పుష్ప శారీస్ ₹799
2 సిల్వర్ లైన్ శారీస్ ₹800
2 అరుపుకోట్టై శారీస్ ₹899
2 కుంభకోణం శారీస్ ₹999
2 ధర్మవరం పట్టు ₹2950
2 ఉప్పాడ పట్టు ₹2999
2 అక్షయ పట్టు ₹4000
2 సాముద్రిక పట్టు ₹5500
కిడ్స్ వేర్
2 గర్ల్స్ టీ-షర్ట్స్ ₹249
2 బాయ్స్ క్యాజువల్ షర్ట్స్ ₹449
2 గర్ల్స్ నైట్ సూట్స్ ₹599
2 బాయ్స్ టీ-షర్ట్స్ ₹299
2 గర్ల్స్ కాటన్ ఫ్రాక్స్ ₹499
2 బాయ్స్ జీన్స్ ₹799
2 గర్ల్స్ ప్లాజో ₹349
2 బాయ్స్ బాబా సూట్స్ ₹499
2 బాయ్స్ కాటన్ ట్రౌజర్స్ ₹799
2 గర్ల్స్ కాప్రి ₹349
2 గర్ల్స్ స్కర్ట్స్ ₹399
2 గర్ల్స్ హోసరీ ఫ్రాక్స్ ₹549
2 గర్ల్స్ ప్లాజో సెట్ ₹999
మెన్స్ వేర్
1 మెన్స్ టీ-షర్ట్ ₹149
3 మెన్స్ టీ-షర్ట్స్ ₹599
2 మెన్స్ క్యాజువల్ షర్ట్స్ ₹899
3 వైట్ హౌస్ షర్ట్స్ ₹899
3 మెన్స్ ఫార్మల్ ట్రౌజర్స్ ₹999
5 మెన్స్ ఫార్మల్ షర్ట్స్ ₹999
3 మెన్స్ కాటన్ ట్రౌజర్స్ ₹1199
2 మెన్స్ జీన్స్ ₹1499
ఉమెన్స్ వేర్
3 లేడీస్ చున్నీ ₹99
2 లేడీస్ కుర్తా ₹199
2 లేడీస్ లెగ్గింగ్స్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹399
2 లేడీస్ కులోట్స్ ₹499
2 లేడీస్ కుర్తాస్ ₹499
2 కాటన్ డ్రెస్ మెటీరియల్ ₹555
2 ఫ్లెయిట్ కట్ చుడిదార్ ₹666
3 ఫ్రాక్ కుర్తా ₹777
2 లేడీస్ వెస్టర్న్ డ్రెసెస్ ₹799
2 డ్రెస్ మెటీరియల్ ₹888
3 డ్రెస్ మెటీరియల్ కాంబో ప్యాక్ ₹999
2 లేడీస్ స్కర్ట్స్ ₹999
2 పాటియాలా చుడిదార్ ₹1599
2 ఫాన్సీ గాగ్రా ₹1599
2 ఖల్లీ చుడీదార్ ₹1999
2 నారాయణపేట గాగ్రా ₹1999
*CONDITIONS APPLY
పిల్లోస్ 1+1 ₹199
కాస్మెటిక్స్ FLAT 10% OFF
ఫుట్‌వేర్ FLAT 10% OFF
బి మిల్స్ బెడ్ షీట్స్
BUY 2 ₹299
6x6 ₹666
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • కాస్మెటిక్స్ • ఫుట్ వేర్ | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ

ప్రధాని మోదీని కలవడం ఎప్పటికీ మర్చిపోలేను

బాలాజీనగర్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్



ప్రధానమంత్రి మోదీకి స్వాగతం పలుకుతున్న వినోద్‌కుమార్ గౌడ్

కూకట్‌పల్లి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత ప్రధాని నరేంద్రమోదీని బేగంపేట విమానాశ్రయంలో బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీని వ్యక్తిగతంగా స్వాగతం పలికేందుకు తనకు అవకాశం రావటం మాటల్లో చెప్పలేని ఆనందాన్ని కలిగించిందన్నారు. బీజేపీలో ఓ సామన్య కార్యకర్తకు సైతం గుర్తింపు లభిస్తుందనేది మరోసారి రుజువైందన్నారు. ప్రపంచ నాయకుడిగా ఎదిగిన మోదీని అంత దగ్గరగా చూడటం వారికి స్వాగతం పలకడం జన్మంతా గుర్తుండగిపోతుందన్నారు. తనకు ఇంతటి అవకాశం కల్పించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి




భాష్యం పాఠశాల ఇంట్రాస్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న విద్యార్థులు

కూకట్‌పల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని భాష్యం విద్యాసంస్థల జెడ్ ఈఓ శిరీష అన్నారు. సోమవారం ఇంట్రా స్పోర్ట్స్ మీట్‌ను భాష్యం విద్యాసంస్థల జోన్-1 అన్ని శాఖలలోని విద్యార్థులు పాల్గొని తమ క్రీడా స్ఫూర్తిని కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పరేడ్ ఆకట్టుకుంది. ఈ పోటీల్లో అన్ని బ్రాంచీల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల ఆవరణలో విజేతలకు జోనల్ ఇన్‌చార్జి శిరీష బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. భాష్యం పాఠశాలలో సామాజిక అంశాలు విలువలతో కూడిన విద్యా బోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాకపోకలు సులభంగా..

● హైదరాబాద్ నాలెడ్జి సిటీ ప్రాంతంలో 22 నుంచి ట్రాఫిక్ మళ్లింపు
● సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో చర్యలు

గచ్చిబౌలి: హైదరాబాద్ నాలెడ్జి సిటీ ఏరియా ఐకియా రోటరీ ప్రాంతంలో నలువైపులా వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో చర్యలు ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా ఈ ట్రాఫిక్ మళ్ళింపు చర్యలను ఈనెల 22వ తేదీ నుంచి అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.

బయోడైవర్శిటీ జంక్షన్ నుంచి ఐకియా రోటరీ వైపు..

- సైబర్ టవర్‌ను చేరుకోవడానికి వాహనదారులు ఐకియా అండర్‌పాస్ రోడ్డును వినియోగించాలి.
- కేబుల్ బ్రిడ్జి వైపు వెళ్లే వాహనదారులు ఐకియా వద్ద కుడి మలుపు తీసుకోవాలి, రోటరీలోని యాంటీ క్లాక్‌వైస్ దిశలో కొనసాగుతుంది. కేబుల్ వంతెన వైపు వారి ప్రయాణాన్ని కొనసాగించాలి.
- ఈమార్గంలో ప్రయాణించే వారు ఐకియా రోటరీ వద్ద యూటర్న్ తీసుకొనే అవకాశం ఉంది.

సైబర్ టవర్స్ నుంచి ఐకియా రోటరీ వైపు..

- సైబర్ టవర్స్‌నుంచి ఐకియా రోటరీ వైపు వచ్చే వాహనదారులు యూటర్న్ తీసుకొనే అవకాశం ఉంది. ఐకియా రోటరీ, ఎడమ రహదారి కేబుల్ వంతెన వైపు వెళ్ళే వాహనాల కోసం వేచి ఉండాలి
- బయోడైవర్శిటీ జంక్షన్‌కు వెళ్లే వారు సాఫీగా వెళ్ళవచ్చు.ఐకియా అండర్‌పాస్ ద్వారా వెళ్ళొచ్చు

మీనాక్షి నుంచి బయోడైవర్శిటీ జంక్షన్ వైపు

- ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు నేరుగా ఐకియా రోటరీ వద్ద సాగాలి
- సీ గేట్ 1వ యూటర్న్ చేరుకున్న తర్వాత కొనసాగడానికి బయోడైవర్శిటీ జంక్షన్ వైపు మొదటి యూటర్న్‌ను ఉపయోగించాలి. వాహనదారులు తమ వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు ప్రయోగాత్మకంగా చేసిన రూట్లలో వాహనాలను నడిపి సైబరాబాద్ ట్రాఫిక్ విభాగంతో సహకరించాలని అధికారులు కోరారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



మౌలానా, ఇమ్రాన్‌లకు శుభాకాంక్షలు తెలుపుతున్న మొయిజ్

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడుగా ఎండీ మౌలానా, మూసాపేట డివిజన్ అధ్యక్షుడిగా ఇమ్రాన్‌ను తెలంగాణ మైనార్టీ ఇన్‌చార్జి ఫర్హానా నియమించారు. మూసాపేటలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొయిజ్ వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలని మోయిజ్ తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం, సద్దాం, ఖుస్రో, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

జేఎన్‌టీయూలో పౌరుగు యువత పార్లమెంట్ సదస్సు



సదస్సులో వీసీ డా. కట్టా నరసింహారెడ్డి

బాలానగర్: జిల్లా స్థాయి పౌరుగు యువత పార్లమెంట్ 2024 అనే సదస్సును మంగళవారం జేఎన్‌టీయూ ఆడిటోరియంలో యూనివర్సిటీ నేషనల్ సర్వీస్ స్కీమ్ సెల్ నెహ్రూ యువకేంద్ర సంఘటన్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ డా. కట్టా నర్సింహారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశలోనే సేవ, సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఏ ఏ రంగాల్లో మీ సేవలు అవసరమో గుర్తు పెట్టుకొని దేశంలో సమస్యలకు మీరు మీ ఆలోచనను పెట్టి అభివృద్ధిలో ముందు ఉండాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని అప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమాంలో రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, స్టేట్ డైరెక్టర్ ఎన్‌వైకే, హైదరాబాద్ ఏఆర్.విజయరావు, అడ్వైయిజరీ మెంబర్ ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి, టి.ఐషియా, జిల్లా యూత్ ఆఫీసర్, ఎన్‌వైకే.రంగారెడ్డి, కళాశాలల యూత్ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

సుభాష్‌నగర్: ఇంటి బయట కూర్చున్న వృద్ధుడు అదృశ్యమైన ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం సాయినగర్‌లో నివాసముండే ప్రసాద్ తండ్రి రామారావు(72) వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ నుంచి కుమారుడి వద్దకు వచ్చాడు. అయితే ఈనెల 17న రాత్రి 10.30 సమయంలో భోజనం ముగించుకుని ఆరు బయట రామారావు కూర్చోగా కుటుంబ సభ్యులు ఇంట్లో పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో 10.45 గంటలకు బయటకు వచ్చి చూస్తే రామారావు కనిపించలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకుండా పోయింది. బంధువులు, సొంత ఊరులో ఆరా తీసినా అతని ఆచూకీ తెలియకపోవడంతో మంగళవారం వృద్ధుడి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృథాగా వాటర్ ఏటీఎంలు



చందానగర్ పీజేఆర్ స్టేడియం ముందు నిరుపయోగంగా వాటర్ ఏటీఎం సెంటర్



జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ కార్యాలయం పక్కనే..



వాటర్ ఏటీఎంలో తుప్పపట్టి విరిగిపోయిన కుళాయి

హఫీజ్‌పేట్: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి, స్వచ్ఛంద సంస్థలు కలిసి వాటర్ ఏటీఎంలు ఏర్పాటు చేశారు. రూపాయి నాణెం వేస్తే తాగు నీరు వస్తుంది. వేసవికాలంలో చందానగర్‌లో జన సంచారం ఎక్కువగా ఉన్నచోట ఒకటి, పీజేఆర్ స్టేడియం వద్ద మరొకటి ఏర్పాటు చేశారు. పీజేఆర్ స్టేడియంకు వచ్చే క్రీడాకారులు, వాకర్స్ కోసం ప్రధానంగా ఏర్పాటు చేశారు. కొన్ని నెలల పాటు వాటర్ ఏటీఎంలు బాగానే పని చేశాయి. తరువాత వాటి నిర్వహణ పట్టించుకునే వారు లేకపోవడంతో మూలనపడ్డాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ఏటీఎంలను ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

- వేసవి కావడంతో చందానగర్ సర్కిల్ పరిధిలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు మరిన్ని వాటర్ ఏటీఎంలు అందుబాటులోకి తీసుకురావాలి
- వాటర్ ఏటీఎంల నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలి
- అర లీటర్, ఒక లీటర్, 5 లీటర్ల సామర్థ్యం గల కుళాయిలను ఏర్పాటు చేయాలి.
- ఈ సంవత్సరం ఎండలు ఎక్కువ అని వాతావరణశాఖ అధికారులు చెబుతున్న క్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి
- పీజేఆర్ స్టేడియంకు వందల సంఖ్యలో వాకర్స్, క్రీడాకారులు, వ్యాయామం కోసం వస్తుంటారని పైగా వేసవి శిక్షణా శిబిరం కూడా ఏర్పాటు చేస్తుండడంతో అందుకోసం వాటర్ ఏటీఎంను అందుబాటులోకి తేవాలి.

“ అందుబాటులోకి తీసుకురావాలి



చందానగర్ పరిధిలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ఏటీఎంలను బాగు చేసి అందుబాటులోకి తీసుకురావాలి. లక్షలు వెచ్చించి వాటిని పట్టించుకోకపోవడం తగదు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.

-విష్ణువర్ధన్‌చారి, చందానగర్

అధికారులు పట్టించుకోవాలి



ఇప్పటికే ఎండలు పెరిగాయి. వాటర్ బాటిల్ కొనాలంటే ఇరవై రూపాయలు అవుతుంది. ప్రజలు దాహార్తికి జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్ అధికారులు సంయుక్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. రానున్న రోజుల్లో ఎండలు మండిపోతాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించాలి.

– బాలకృష్ణ, చందానగర్

మెట్రో డివైడర్‌ను ఢీకొట్టిన భారీ కంటైనర్



మూసాపేట మెట్రోస్టేషన్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టిన భారీ కంటైనర్



మూసాపేట: మూసాపేట మెట్రో స్టేషన్ వద్ద మంగళవారం భారీ కంటైనర్ లారీ డివైడర్‌ను ఢీకొట్టింది. ఏపీ 23 వై 4233 నెంబర్‌గల 22 టైర్ల భారీ కంటైనర్ షాద్‌నగర్ నుంచి జింకలవాడలోని కంపెనీలో స్టీల్ లోడ్ కోసం వచ్చింది. మూసాపేట వద్ద యూటర్న్ తీసుకొనే అవకాశం ఉన్నా భరత్‌నగర్ కాలనీలోని కూరగాయల మార్కెట్ వద్ద రద్దీగా ఉంటుంది. దీంతో వై జంక్షన్ వద్ద టర్న్ తీసుకొని బాలానగర్ మీదుగా జింకలవాడకు వెళుతోంది. ఉదయం 6.30 గంటలకు మెట్రోస్టేషన్ వద్ద ఏపీ ట్రావెల్ బస్ వేగంగా కంటైనర్ లారీ ముందుకు రావడంతో డ్రైవర్ యూరీ మహ్మద్ వాహనాన్ని కుడివైపు తిప్పాడు. మెట్రో పిల్లర్ 879, 878 పిల్లర్ల మధ్య డివైడర్‌ను ఢీకొట్టి పైకి ఎక్కింది. ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. మెట్రో జేసీబీ వచ్చి వాహనాన్ని పక్కకి తీసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

చోరీకి పాల్పడిన ముగ్గురు మైనర్లు

జువైనల్ హోమ్‌కు తరలింపు

భాగ్యనగర్‌కాలనీ: ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడుతున్న ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకొని జువైనల్ హోమ్‌కు తరలించిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వసంత్‌నగర్‌లో నివాసం ఉంటున్న సాంబశివరావు ఈనెల 6వ తేదీన తన స్వగ్రామమైన బాపట్లకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. తిరిగి ఈనెల 11న ఇంటికి చేరుకోగా ఇంటి తాళాలు పగలగొట్టినట్లు గుర్తించారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, 2 వాచ్‌లు, 1 శాంసంగ్ ఫోన్‌ను గుర్తు తెలియని దుండగలు దొంగిలించుకొని పరారయ్యారు. సాంబశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు దర్యాప్తు చేపట్టగా సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇంట్లో చోరబడిన ముగ్గురు మైనర్లు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి దొంగిలించిన సొత్తు రికవరీ చేసుకొని జువైనల్ హోమ్‌కి తరలించినట్లు పోలీసలు పేర్కొన్నారు.

మూడో అంతస్తు పై నుంచి పడి వ్యక్తి మృతి

మూసాపేట: ప్రమాదవశాత్తు కిందపడి ఓ యువకుడు చనిపోయిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డి.యశ్వంత్ (20) వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన నరసన్న కుమారుడు. తెలిసిన వారితో పాటు నగరానికి వచ్చిన యశ్వంత్ స్నేహితులతో ఆల్విన్‌కాలనీలో రూం అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. మంగళవారం కూకట్‌పల్లి వీవీనగర్‌లో ఏసీ రిపేర్ కోసం వెళ్లాడు. మూడో అంతస్తులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. వెంటనే రాందేవ్‌రావు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స నిర్వహిస్తుండగా చనిపోయాడు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

దాహార్తి తీర్చేందుకు వాటర్ మెషిన్ ఏర్పాటు



బాలానగర్‌లో ఏర్పాటు చేసిన వాటర్ మెషిన్‌ను ప్రారంభిస్తున్న బండి రమేష్

కూకట్‌పల్లి: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాలానగర్‌లో తాగునీటి మెషిన్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండు వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు చల్లని నీరు అందించటానికి చల్లని నీటిని అందించే వాటర్ మెషిన్‌ను ఏర్పాటు చేసిన పులి శ్రీకాంత్‌గౌడ్, పులి శివకుమార్ గౌడ్‌లను అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, పుష్పారెడ్డి, కొప్పిశెట్టి దినేష్‌కుమార్, శేరి సతీష్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాఘవేంద్ర, కుక్కల రమేష్, నళినీకాంత్, రాము, రాజు, హుస్సేన్, నయీమ్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జెడ్సీ సమీక్ష



నోడల్ అధికారులతో మాట్లాడుతున్న జెడ్సీ అభిలాష అభినవ్

కూకట్‌పల్లి: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో మంగళవారం జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలను అమలు చేయడానికి కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ నోడల్ అధికారులతో చర్చించారు. జోనల్ కమిషనర్, కేపీజెడ్, జీహెచ్ఎంసీ ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు మోడల్ ప్రవర్తనా నియమావళిని నిశితంగా పాటించాలన్నారు. మోడల్ ప్రవర్తనా నియమావళిని అనుసరించి, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని ప్రజలను అభ్యర్థించారు.

‘మనూ’లో సోషల్ వర్క్ డే

రాయదుర్గం: అట్టడుగువర్గాల స్థితిగతులను మెరుగుపర్చడంలో సామాజిక కార్యకర్తలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎం.డి. షాహిద్ రజా పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలోని సోషల్‌వర్క్ విభాగం ఆధ్వర్యంలో ‘మనూ’ సోషల్ వర్క్ క్లబ్ (ఎల్‌డబ్ల్యూసి) పర్యవేక్షణలో ప్రపంచ సామాజిక కార్య దినోత్సవాన్ని ‘పరివర్తన మార్పు కోసం భాగస్వామ్య భవిష్యత్తు’ అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూసీ కార్యదర్శి మహ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ సోషల్ వర్క్ డే ప్రాముఖ్యత, చారిత్రక సందర్భం గురించి వివరించారు. అనంతరం నజీర్ కలీమ్, అబ్దుల్ మజీద్, హంజామన్సన్ చదివిన కవితలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో తస్మియా ముక్తియార్ అహ్మద్, డాక్టర్ అబుల్ సలీమ్‌ఖాన్, ఎండి ఇస్సార్ ఆలమ్, పలువురు విద్యార్థులు, ఫ్యాకల్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



సోషల్ వర్క్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాకల్టీ, విద్యార్థులు

పెట్రోల్‌బంక్ వద్ద కారులో మంటలు



గుల్‌మొహర్‌పార్కు వద్ద మంటలను ఆర్పుతున్న పెట్రోల్ పంపు సిబ్బంది

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి గుల్‌మొహర్ పార్కు కాలనీ వద్ద ఉన్న పెట్రోల్ పంపు వద్ద ఓ కారులో మంటలు వ్యాపించాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో గచ్చిబౌలి నుంచి లింగంపల్లి వైపు వెళ్తున్న ఇండికా కారు గుల్‌మొహర్‌పార్కు కాలనీ సమీపంలోని ఎల్ ఫ్యూయల్స్‌లోకి వెళ్లే మార్గం వద్దకు రాగానే కారులో పొగలు వ్యాపించడంతో కారులోని వారు కిందకు దిగారు. పెట్రోల్ బంక్ సిబ్బంది అక్కడికి చేరుకొని ఫైర్ ఎస్టిమిషన్‌తో మంటలను ఆర్పారు. అటుగా వెళ్తున్న క్రేన్ సహాయంతో వెంటనే కారును ముందుకు తీసుకెళ్ళి వదిలారు.ఈ సంఘటనతో అక్కడున్న వారు భయాందోళనకు గురయ్యారు. పెట్రోల్ బంక్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు.

నేడు వారాంతపు సంత

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లోని 60 అడుగుల రోడ్డులో ప్రతి బుధవరం వారాంతపు సంత కొనసాగుతోంది. ఈ సంతలో నిత్యావసరాలతో పాటు గృహోపకరణాలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజుకు మరో అవకాశం

మూసాపేట: ఓపెన్ స్కూల్స్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు తత్కాల్ అవకాశం కల్పిస్తున్నామని మూసాపేట ఓపెన్ స్కూల్స్ కో-ఆర్డినేటర్ బుర్హాన్ తెలిపారు. ఈనెల 21వ తేదీ వరకు 10వ తరగతి విద్యార్థులకు రూ.500ల అపరాద రుసుం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.1000 అపరాద రుసుంతో పరీక్ష ఫీజు కట్టుకోవచ్చని తెలిపారు. నేరుగా పాఠశాలలో లేదా మీసేవలో పరీక్ష ఫీజు కట్టుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు.

నేటి నుంచి శంకరమఠంలో వేదఉపన్యాసం

మోతీనగర్: మోతీనగర్‌లోని శృంగేరి శారదా శంకరమఠంలో 21 నుంచి 23వ తేదీ వరకు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8గంటల వరకు వేద ఉపన్యాసం కార్యక్రమం ఉంటుందని కార్య నిర్వహణాధికారి సీఎస్ఆర్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. రాజమండ్రి శ్రీ దత్తాత్రేయ వేద విద్యా గురుకులం ప్రధానాచార్యులు, బ్రహ్మశ్రీ గుళ్లపల్లి సీతారామచంద్ర ఘనపాఠి వేదాధ్యయనం, వేదోక్తకర్మానుష్టానం వలన సర్వప్రాణులకు కలిగే ప్రయోజనాల గురించి వేదార్థ ఉపన్యాస కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వేదాభిమానులంతా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదయం చేయాలని

దేవాలయంలో ప్రతిరోజు నిత్యకల్యాణం

ఆల్విన్‌కాలనీ: సప్తగిరికాలనీలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రతిరోజు ఉదయం 11గంటలకు లోక కల్యాణార్థం నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు తెలిపారు. నిత్య కల్యాణోత్సవంలో పాల్గొనాలనుకునే భక్తులు ఒకరోజు ముందుగా ఆలయంలో సంప్రదించాలని కోరారు.

ప్రతిరోజు ఉచిత ఫిజియోథెరపీ చికిత్స

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలోని రిక్రియేషన్ క్లబ్‌లో ఎల్‌కేజీ ఇండియా, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉచిత ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహిస్తున్నట్లు రిక్రియేషన్ క్లబ్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆదివారం సెలవు ఉంటుంది. మెడ, కాళ్లు, కీళ్ల మజిల్ పెయిన్ వంటి వారికి చికిత్సలు నిర్వహించనట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

బస్తీ దవాఖానాలో ఉచిత వైద్య సేవలు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డినగర్ హుడా పార్కు వద్ద మోడల్‌మార్కెట్ భవనం, హనుమాన్‌నగర్ కమ్యూనిటీహాల్, వెంకటేశ్వరనగర్ కమ్యూనిటీహాల్, ఎల్లమ్మబండ వాటర్‌ట్యాంక్ వద్ద ఉన్న కమ్యూనిటీహాల్‌లో బస్తీ దవాఖానా కొనసాగుతోంది. ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు... తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రాథమిక చికిత్సలు చేయనున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. రక్త పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు.

కూరగయాల ధరలు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీలోని రైతు బజార్‌లోని కూరగాయల 1 కిలో ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట 11, వంకాయ 23, బెండకాయ 45, బజ్జీమిర్చి 40, పచ్చిమిర్చి 55, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజి 23, బీన్స్ 55, క్యారట్ 19, గోబిపువ్వు 18, దొండకాయ 23, చిక్కుడుకాయ 50, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 65, ఆలుగడ్డ 21, కీరా 23, దోసకాయ 18, సొరయాక 9, పొట్లకాయ 15, కంద 60, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 10 నుంచి 15, అరటి కాయ 8 నుంచి 9, చామగడ్డ 45, ముల్లంగి 4 నుంచి 6, చిలగడ దుంప 18, గుమ్మడి కాయ 18, నిమ్మకాయలు 55 నుంచి 60, మునగ కాయలు 5 నుంచి 6, పచ్చిబఠాణి 50, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 220, అల్లం 160, వెల్లుల్లి180, చింతపండు 140, పండుమిర్చి 80, ఉసిరి 40, వేరుశెనగనూనె 165, పామాయిల్ నూనె 97 రూపాయలుగా ఉన్నాయి.

‘కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తే కులవృత్తులు కనుమరుగవుతాయి’



కార్పొరేట్ సెలూన్ ఏర్పాటుకు నిరసన తెలిపిన నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

భాగ్యనగర్‌కాలనీ: కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తే కులవృత్తులు కనుమరుగవుతాయని మేడ్చల్ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నరసింహనాయీ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీలోని కార్పొరేట్ స్థాయిలో సెలూన్ ఏర్పాటు చేయడంతో నాయీ బ్రాహ్మ సంఘం ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా నరసింహ నాయీ మాట్లాడుతూ... నాయీ బ్రాహ్మణుల పొట్టగొట్టే కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించవద్దని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో తక్కువ దూరంలోనే అనేక సెలూన్‌లు ఉన్నాయన్నారు. ఎంతోమంది ఈ సెలూన్‌లపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. కార్పొరేట్ సెలూన్‌లు ఏర్పాటు చేయడం వల్ల తమ బతుకులు రోడ్లపై పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులను వ్యాపారంగా మార్చే పెట్టుబడిదారులను అడ్డుకోకపోతే భవిష్యత్‌లో నాయీబ్రాహ్మణుల కులవృత్తులకు మనుగడ ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులు స్వామి నాయీ, రమేష్ నాయు, గంగారం నాయీ, వెంకటేష్ నాయీ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



సాయికుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చున్నూ పాషా

మూసాపేట: తెలంగాణ ఫిషర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా మెట్టు సాయికుమార్ నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూసాపేట కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చున్నూ పాషా మంగళవారం సాయికుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుల పెరుమండ్ల టింకు, ప్రదీప్, చక్రదరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.